ప్రజా మంటలు

శనివారం 16 - 05 - 2026

# దేశీయ ఔషధ రంగ ముఖచిత్రాన్ని మార్చేలా ముందడుగు

## హైదరాబాద్ లో ఫార్మా మాక్ టెక్ ల్యాబ్ నెక్స్ ఎక్స్పో2026

**సికింద్రాబాద్,మే 15 ( ప్రజామంటలు):**దేశీయ ఔషధ రంగ ముఖచిత్రాన్ని మార్చేలా, ఫార్మా యంత్రాల తయారీలో భారత్‌ను ప్రపంచ వేదికపై అగ్రస్థానంలో నిలిపేందుకు అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో ఈఈపీసీ ఇండియా ఆధ్వర్యంలో 'ఫార్మా మాక్‌టెక్ - ల్యాబ్‌నెక్స్ట్ ఎక్స్‌పో 2026' రెండో విడత సన్నాహక రోడ్‌షో శుక్రవారం భాగ్యనగరంలో అట్టహాసంగా జరిగింది సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న ఈ మెగా ఎక్స్‌పోకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా బేగంపేట లోని ఐటీసీ కాకతీయ లో జరిగిన కార్యక్రమంలో ప్రతినిధులు వెల్లడించారు. ప్రపంచ వ్యాక్సిన్ సరఫరాలో మూడో వంతు, దేశీయ బల్క్ డ్రగ్ ఉత్పత్తిలో 40 శాతం వాటా కలిగి ఉన్న హైదరాబాద్ వేదికగా ఈ చర్చా గోష్ఠి నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాంతీయ సంయుక్త డీజీఎఫ్‌టీ అక్షయ్ ఎస్.సి. మాట్లాడుతూ, భారత ఔషధ రంగ వృద్ధికి దేశీయ ఉక్కు ఉత్పాదక రంగాల బలమే పునాది అని స్పష్టం చేశారు. తయారీదారులు కేవలం స్థానిక అవసరాలకే పరిమితం కాకుండా ప్రపంచ మార్కెట్ ప్రమాణాలకు అనుగుణంగా యంత్రాల ఉత్పత్తిని చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతికత కలిగిన పరికరాల కోసం విదేశాలపై ఆధారపడాల్సి వస్తోందని, ఈ పరిస్థితి మారి స్వదేశీ పరిజ్ఞానంతో ప్రత్యేక యంత్రాల ఉత్పత్తి పెరగాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఈఈపీసీ భారత్ కార్యనిర్వాహక డైరెక్టర్ అధిప్ మిత్ర మాట్లాడుతూ, 2030 నాటికి అమెరికాకు చేసే ఫార్మా ఎగుమతులను 130 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో 'ఫార్మా మాక్‌టెక్' వంటి ప్రదర్శనలు కీలకంగా మారుతాయని, ఇక్కడ ప్రదర్శించే ఆటోమేషన్, ప్రిసిషన్ డ్రగ్ డెలివరీ వంటి అత్యాధునిక సాంకేతికతలు తయారీదారులకు దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఫార్మా 4.0 దిశగా అడుగులు వేస్తూ డిజిటల్ పరివర్తనను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు.గడిచిన ఐదేళ్లలో ఫార్మా యంత్రాల ఎగుమతులు 15.3 శాతం వృద్ధి సాధించినప్పటికీ, దిగుమతుల కారణంగా వాణిజ్య లోటు కొనసాగుతుండటంపై ఈ సదస్సులో




నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ పద్ధతులను అనుసరించడం ద్వారా ఈ లోటును భర్తీ చేయవచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు. జీడిమెట్ల, బాలానగర్ వంటి ఇంజనీరింగ్ క్లస్టర్ల భాగస్వామ్యంతో సరఫరా గొలుసును మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్‌ఓ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ కె. నరేంద్రన్, ఈసీజీసీ సీనియర్ మేనేజర్ సురేష్ బాబుతో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొని తమ విలువైన సూచనలు చేశారు.

# పంట విక్రయానికి రైతులు పడిగాపులు కాస్తున్నారు

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

**జగిత్యాల మే 15 (ప్రజా మంటలు) :**రైతు పండించిన పంటను విక్రయించుకోవడానికి పడిగాపులు కాస్తున్నారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట విక్రయించుకోవాడానికి రైతులు పడిగాపులు కాస్తున్నారు గత ఏడాది కన్నా మెరుగైన రీతిలో కొనుగోలు చేపట్టాలి.ధాన్యం రవాణా చేసేందుకు లారీలు ఎందుకు తగ్గిపోయినాయి. అధికారులకు అవగాహన ఉండాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు.క్వింటాల్ కు అదనపు తూకంతో రైతులు నష్టపోతున్నారు.ధాన్యం రవాణా చేసేందుకు లారీలు కమరుగై, ట్రాక్టర్లు కనపడుతున్నాయన్నారు.తూకం వేసేందుకు గన్ని బ్యాగులు లేవు.ఎవరి ధాన్యం వారే తరలించుకోవాల్సిన దుస్థితి నెలకొందివ్యవసాయ మార్కెట్లో మున్సిపల్ నిర్మించిన మూడు మార్కెట్లు అందుబాటులో ఉన్నాయి.ఇక్కడే నిల్వ చేసుకోవచ్చు.. అవసరం ఐతే నేట్టింగ్ వేసుకోవచ్చు అని కలెక్టర్ కు విన్నవించినా..కలెక్టర్ కి పరిస్థితులపై అవగాహన లేకపోతే సలహాలు స్వీకరించండన్నారు.మార్కెట్లో వేజ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ సిమెంట్,



స్టీల్ నిల్వ చేశారు. ఆరు నెలలు గడుస్తున్న స్పందన లేదు..ప్రైవేట్ కాంట్రాక్టర్ సామాగ్రి నిల్వ చేసేందుకు రైతుల ను ఇబ్బంది పెడతారా అని ప్రశ్నించారు.ధాన్యం తూకంలో జాప్యం..రవాణాలో, అన్లోడింగ్ ఆలస్యనికి పాలన అధికార యంత్రాంగమే బాధ్యులు..నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు..ఎంత మంది అధికారుల పై చర్యలు తీసుకున్నారనీ ప్రశ్నించారు.కొనుగోళ్లలో జాప్యంతో కల్లాల్లో పడిగాపులు కాయాలనా..కేంద్రీయ విద్యాలయం కేంద్రం కేటాయించిందిస్థలం కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు.రైతుల సమస్య కాంగ్రెస్ కు, బీజేపీ కి పట్టింపు లేదు..సీఎం రేవంత్ రెడ్డి విచక్షణ అధికారంతో రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ కళాశాల స్థలాన్నీ జ్యుడిషియల్ కు 100 ఎకరాలు కేటాయించారు.స్థలం కేటాయించాలని నేను మంత్రికి రాసిన..అని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.స్థల ఎంపిక కాకపోవడంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ప్రారంభించలేకపోయారు.ఐదు ఎకరాలు కేంద్రీయ విద్యాలయం, 25 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు 25 ఎకరాలు, స్పోర్ట్స్ కోసం 10ఎకరాలు కేటాయించాలి..వ్యవసాయ మార్కెట్ లో ప్రైవేట్ కాంట్రాక్టర్ను ఖాళీ చేయించాలి.. మక్కలు నిల్వ చేసేందుకు స్థలం కొరత ఉన్న నేపథ్యంలోతక్షణమే కాంట్రాక్టర్ ను ఖాళీ చేయించాలి..బిల్లు లు రాకుంటే ఎవరైనా కబ్జా చేయొచ్చా చెప్పాలి ఎమ్మెల్యే లేఖలు రాయడం పక్కన పెట్టీ, సీఎం దగ్గరకు వెళ్ళి మాట్లాడితే స్థలం మంజూరు చేస్తారు..స్థలం మంజూరు చేసి, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, ప్రారభించాలి..కేంద్రం మొక్క జొన్న కు కేవలం పది రూపాయలు పెంచడం ఏమిటి..ధన్యం సేకరణ పై ఎం పీ అరవింద దృష్టి పెట్టాలి కలెక్టర్ తో సమీక్షించాలి.కేంద్రీయ విద్యాలయం స్థలం కేటాయించాలని ఎం పీ అరవింద నేరుగా సి ఎం ను కలవాలి..మోదీ రేవంత్ రెడ్డి బడే బాయి.. చోటే భాయి అని మాట్లాడుకుంటున్నారు..ఎమ్మెల్యే లేఖలతో పని కాదు.. సీఎం రేవంత్ రెడ్డి ను కలిస్తే అర నిమిషంలో మంజూరు ఇస్తారు..ఎమ్మెల్యే కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం కేటాయింపు పోరాడి సాధించినట్టు ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారు.ఎమ్మెల్యే చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాలలో మండల యువత, విద్యార్థినీ విద్యార్థుల కొరకు రీడింగ్ రూమ్ ప్రారంభించిన

## ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్



**గొల్లపల్లి మే 15ప్రజా మంటలు :** తెలంగాణ విద్య వారోత్సవాల సందర్భంగా స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాలలో పాఠశాలకు సంబంధించిన విద్యార్థులతోపాటు ధర్మారం మండలం మరియు ఎండపల్లి మండలం ఇతరత్రా నిరుద్యోగ అభ్యర్థులకు, యువతకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల వసతులతో కూడిన రీడింగ్ ఏర్పాటు చేశామని,పాఠశాల విద్యార్థుల విద్యకు సంబంధించిన పుస్తకాలు మరియు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమగు అభ్యర్థుల కొరకు పోటీ పరీక్షల పుస్తకాలను కూడా అందుబాటులో ఉంచామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అందరికీ అందుబాటులో రీడింగ్ రూమ్ ఉంటుంది అని కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి ఒక ప్రకటనలో తెలిపారు.

# బక్రీద్ సందర్భంగా అలర్ట్ మోడ్‌లో పోలీస్ శాఖ

## రాయపట్నం చెక్‌పోస్ట్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**గొల్లపల్లి మే 15ప్రజా మంటలు :** ధర్మపురి మండలంలోని రాయపట్నం చెక్‌పోస్ట్‌ను బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పోలీసు అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. చెక్‌పోస్ట్ వద్ద భద్రతా ఏర్పాట్లు, వాహనాల తనిఖీలు, రాత్రి పహారా విధులు మరియు సిబ్బంది అప్రమత్తతను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లా సరిహద్దుల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలు, అక్రమ రవాణా మరియు చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి వదంతులను నమ్మకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి వాహనాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ, రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐ, జి మహేష్ వెటర్నరీ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# నేడు జగిత్యాలకు సమాచార కమీషన్ రాక

## జిల్లా కలెక్టరేట్ లో కేసుల విచారణ

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు ) మే 15:** తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ శనివారం జగిత్యాలకు రానున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం పూట సమావేశం, మధ్యాహ్నం కేసుల విచారణ చేపట్టనున్నారు. ప్రజలకు వజ్రాయుధం అయిన సమాచార హక్కు చట్టం - 2005 ద్వారా కార్యకర్తలు దాఖలు చేసిన రెండో అప్పీల్ కేసులపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఇరువర్గాలకు ముఖా - ముఖి విచారణ చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన నోటీసులు వివిధ శాఖల అధికారులకు, సమాచార హక్కు చట్టం కార్యకర్తలకు పోస్ట్ ద్వారా ఇప్పటికే చేరి ఉన్నాయి. స్థానికంగా జిల్లా కలెక్టరేట్ లో జరుగనున్న సమాచార కమీషన్ సమావేశానికి, విచారణకు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. నోటీసులు అందుకున్న వివిధ శాఖల అధికారులు పాత ఫైల్స్ తీసి సమాచారం ఇచ్చేందుకు వెతుకులాడుతున్నారు. కొన్ని శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. మరి కొంత మంది అధికారులు తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ పంపించిన నోటీసులు పోస్ట్ ద్వారా స్వీకరించేందుకు సంశయం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.జగిత్యాల జిల్లా ఏర్పడ్డ దశాబ్ద కాలం ( పది ఏండ్ల ) తర్వాత జిల్లా కేంద్రంలో మొట్ట మొదటి సారి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ విచారణ చేపట్టడం పట్ల జిల్లాలోని ఆర్టీఐ కార్యకర్తలు, హక్కుల సంఘాల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కు వారు కృతజ్ఞతలు కూడా తెలియజేస్తున్నారు. శనివారం ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ లను స్వయంగా కలిసి వినతి పత్రాలు అందజేసేందుకు కొందరు ఆర్టీఐ కార్యకర్తలు సిద్ధపడుతున్నట్లు తెలిసింది.




# ఉమ్మడి రాష్ట్రలోని ఏపీ మానవ హక్కుల కేసులు ఆరాష్ట్రానికి బదిలి




**హైదరాబాద్ మే 15 ప్రజా మంటలు):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు సంబంధించిన మొత్తం 9,378 కేసులు ఇంకా తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలోనే పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అధికారులు ఇప్పటివరకు ఆ కేసులను స్వీకరించకపోవడంతో, ఆయా కేసులు/ఫైళ్లను అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు.అలాగే, సంబంధిత కేసుల వివరాలను తెలంగాణ మానవ హక్కుల కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. దీంతో ఫిర్యాదుదారులు, బాధితులు మరియు ఇతర సంబంధిత పక్షాలు ఇకపై తమ కేసులకు సంబంధించిన సమాచారం, విచారణ పురోగతి లేదా తదుపరి చర్యల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

## భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి

ఈరోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేటు బడులకు పంపితే అనవసర ఖర్చులు తప్ప ప్రయోజనం ఉండదని సర్పంచ్ మాచర్ల కుమారస్వామి అన్నారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫై అయిన ఉపాధ్యాయులు ఇంగ్లీష్ మీడియంలో బోధిస్తున్నారని, విద్యార్థులకు మంచి చదువు చెప్పేలా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తానని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు, కేజీబీవీ ఇన్‌చార్జి జ్యోతి, ఉపాధ్యాయులు రాజేందర్, మోహన్, శ్రీధర్, సెక్రటరీ రాజు తదితరులు పాల్గొన్నారు..




# కళాశాలల్లో గ్రంథాలయాలు - ఉపాధికి సోపానాలు, ప్రిన్సిపాల్



**మెట్పల్లి మే 15 (ప్రజా మంటలు) :**తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గ్రంథాలయాలు ఉండడంతో విద్యార్థులకు విజ్ఞానం కలుగుతుందని,ఆ విజ్ఞానం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అన్నారు .ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున విద్యా వారోత్సవాల వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తకాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గ్రంథాలయాల ద్వారా విద్యార్థులకు విజ్ఞానం బాగా పెరుగుతుందని,ఆ విజ్ఞానంతో పోటీ పరీక్షలకు హాజరు అయితే మాత్రం ఉపాధి అవకాశాలు వారికే లభిస్తాయని అన్నారు. కొందరు విద్యార్థులు గ్రంథాలయాల్లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని, దాంతో విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య హర్షం వ్యక్తం చేశారు.కళాశాల ఇంచార్జి లైబ్రేరియన్ ఏ. మనోజ్ కుమార్ మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థులకు సంబంధించిన అన్ని పుస్తకాలు ఉన్నాయని,ఆ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, లెక్చరర్లు అంజయ్య,శ్రీకాంత్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోండి

## తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు




**సికింద్రాబాద్,మే 15 (ప్రజామంటలు):**నగర ప్రజలు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌తోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు పేర్కొన్నారు. నగర పోలీస్ కమిషనర్ బి. సుమతి, ట్రాఫిక్ డిసిపి కె. రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం బోయిన్‌పల్లి మార్కెట్ ప్రాంగణంలో తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, వాహనదారులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లు మాట్లాడటం వంటివి ప్రాణాంతకమని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా సాఫీగా ప్రయాణం సాగుతుందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. గత 30 ఏళ్లుగా ఎలాంటి ప్రమాదాలు చేయకుండా, క్రమశిక్షణతో ఆటో నడుపుతున్న డ్రైవర్ శ్రీ రమణయ్యను పోలీసులు ప్రత్యేకంగా సత్కరించారు. సుదీర్ఘ కాలంగా సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తున్న రమణయ్యను ఆదర్శంగా తీసుకోవాలని మిగిలిన డ్రైవర్లకు సూచించారు. తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. సర్దార్ నాయక్, ఆర్.ఐ ఐ.వి. రమణయ్య, ఎస్.ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లపై పశువులు వదిలితే కఠిన చర్యలు తప్పవు మూడు ఆవులను తాటిపల్లి గోశాలకు తరలించిన సంబంధిత అధికారులు



**గొల్లపల్లి మే 15ప్రజా మంటలు :**ధర్మపురి పట్టణంలో రోడ్లపై ఒంటరిగా తిరుగుతున్న పశువులను పోలీసులు మున్సిపల్ అధికారులు ఇప్పటికే పలుమార్లు యజమానులకు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు పశువుల సంరక్షణ దృష్ట్యా ఆవులు, ఎద్దులు, బర్రెలను బయట వదలకుండా యజమానులు తమ ఇళ్ల వద్దనే కట్టివేసుకోవాలని సూచనలు చేసినప్పటికీ ఈ నేపథ్యంలో చాలా మంది పశువుల యజమానులు బాధ్యతగా స్పందించి తమ పశువులను తీసుకెళ్లి జాగ్రత్తగా సంరక్షించుకున్నారు. అయితే కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మూడు ఆవులు పట్టణంలోని ప్రధాన రహదారులపై స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గుర్తించబడింది.దీనిపై వెంటనే స్పందించిన ధర్మపురి పోలీసులు మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా చర్యలు చేపట్టి ఆ మూడు ఆవులను సురక్షితంగా తాటిపల్లి గోశాలకు తరలించారు సంబంధిత పశువుల యజమానులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ప్రజల ప్రాణ భద్రతకు భంగం కలిగించే విధంగా పశువులను రోడ్లపై వదిలేయడం తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించబడుతుంది.ఇకపై కూడా రోడ్లపై ఎవరూ లేకుండా ఒంటరిగా పశువులు కనిపించిన పక్షంలో వాటిని స్వాధీనం చేసుకొని గోశాలలకు తరలించడంతో పాటు సంబంధిత యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని ధర్మపురి పట్టణ ప్రజలు, పశువుల యజమానులు పోలీసు మున్సిపల్ అధికారులకు సహకరించి పట్టణంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావలసిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ఐ,జి మహేష్ తెలిపారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**జగిత్యాల మే 15 ( ప్రజా మంటలు) :**ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో విద్యాశాఖ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ జగిత్యాల ఆధ్వర్యంలో ఓల్డ్ బస్ స్టాండ్ జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ అధ్యక్షత వహించారు మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించి, ఉత్తమ పాఠకులను ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో పుస్తక పఠన అలవాటు పెంపొందించడం ద్వారా జ్ఞాన వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, స్థానిక కౌన్సిలర్ సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, ఎం.ఈ.ఓ చంద్రకళ, లైబ్రేరియన్ వసంత్, నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు ఆనంద్ రావు, తపస్ రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య, పాఠకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల నమోదుకు మహిళా సంఘాల సహకారం కోరిన ప్రధానోపాధ్యాయులు

## గడ్డం శ్రీనివాస్ రెడ్డి



**మెట్టుపల్లి మే 15 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :** మెట్టుపల్లి మండల పరిధిలో వెల్లుల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి రాబోయే విద్యా సంవత్సరం గ్రామం లోని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామం లోని నాలుగు "మహిళా సమైక్య సంఘాల "సమావేశంలో పాల్గొని, ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి బ్రేక్ ఫాస్ట్, పాలు, తొమ్మిది రకాల వస్తువులతో కూడిన వెల్కమ్ కిట్ లతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండ ప్రభుత్వం మహిళా సంఘాల అధ్యక్షులనే "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" అధ్యక్షులుగా, సభ్యులుగా పాఠశాలల ను నిర్వహిస్తున్నందున మీరు, మీ పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలల మనుగడకు సహకరించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పోచంపల్లి లక్ష్మి,వ్యాయమ, ఉపాధ్యాయులు కొమురయ్య, వి ఓ లు మాధవి, సునంద, రాధ,స్వరూప, మరియు మహిళలు పాల్గొన్నారు.


# ముత్తారం-గట్లనర్సింగాపూర్ ఎక్స్‌రోడ్‌కు బీటీ రోడ్డు

## రూ.3.74 కోట్లు మంజూరు




**భీమదేవరపల్లి, మే 14(ప్రజా మంటలు):-** ముత్తారం గ్రామం నుంచి గట్లనర్సింగాపూర్ ఎక్స్‌రోడ్ వరకు లంబాడితండా మీదుగా 3.77 కి.మీ. బీటీ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.74 కోట్లు మంజూరు చేసింది.పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ 21-09-2024న జారీ చేసిన 531 ప్రకారం పరిపాలన అనుమతులు లభించాయి. ఈ పనులను కరీంనగర్‌కు చెందిన ధరణి కన్స్ట్రక్షన్స్ సంస్థ చేపట్టనుంది. 24 సెప్టెంబర్ 2025 నుంచి 23 సెప్టెంబర్ 2026 వరకు పనుల గడువు నిర్ణయించారు.బుధవారం పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరావు, డిపిఆర్ఈ సైదులు రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ శిరీష, ఏఈ వినయ్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు.రహదారి పూర్తయితే ముత్తారం, లంబాడితండా, గట్లనర్సింగాపూర్ వాసులకు రవాణా సౌకర్యం మెరుగుపడి విద్యార్థులు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు..

# లారీ ఢీకొని మేడిపల్లి గ్రామంలో ఒక వ్యక్తి మృతి



**ఇబ్రహీంపట్నం మే 15 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :**మేడిపల్లి గ్రామానికి చెందిన కోట రాజన్న తండ్రి రాజారాం, 78 సం.లు, మున్నూరు కాపు అతని ఇల్లు చీను 63 హైవేను అనుకొని ఉంటుంది, ప్రతిరోజు ఉదయం సమయంలో హైవే రోడ్డు దాటి మొహం కడుక్కోవడానికి బోరు దగ్గరికి వెళ్లేవాడు, అదే క్రమంలో శుక్రవారం రోజు తేదీ 15 5 2026 రోజున ఉదయం అందాల 05:30 గంటల సమయంలో మొహం కడుక్కోవడానికి రోడ్డు దాటి మొహం కడుక్కోవడం అయిపోయిన తర్వాత తిరిగి రోడ్డున దాటుతున్న క్రమంలో మెట్టుపల్లి నుంచి ఆర్మూరు వైపు వెళ్తున్న మామిడిపండ్ల లోడుతో ఉన్న లారీ డీ.ఆశీ ఎ= 61 జ 4844 దాని డ్రైవర్ అయినా రామ్ నివాస్ తండ్రి బాణారాం, వయస్సు 48 గ్రామము నాన్ తల హర్యానా రాష్ట్రం అను అతను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి రోడ్డు దాటుతున్న మృతుడు రాజన్నకి టక్కరి ఇవ్వగా మృతుడు అక్కడికి అక్కడే మరణించినట్లుగా మృతుడి కొడుకు అయిన కోట రవి తండ్రి రాజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనదని ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ తెలిపారు.

# కొనుగోలు చేసిన వారి ధాన్యాన్ని వెంటనే సంబదిత రైస్ మిల్ కు పంపండి



**ఇబ్రహింపట్నం మే 15 (ప్రజామంటలు దగ్గుల అశోక్ ) :**గౌరవ సంయుక్త కలెక్టర్(రాదీ), జగిత్యాల శుక్రవారం రోజున ఇబ్రహింపట్నం మండలములోని గోదురు ఐకెపి సెంటర్ మరియు శ్రీ రాజ రాజేశ్వర రైస్ మిల్ ను సందర్శించి, కొనుగోలు చేసిన వారి ధాన్యాన్ని వెంటనే సంబదిత రైస్ మిల్ కు పంప వాలెనని, అందరి సహకారంతో సంచులు నింపి వున్నచో త్వరగా లారీ లో లోడ్ చేయించవచ్చు అని ఆదేశించారు. ఈ ప్రక్రియను పరిశీలించుటకు ఇబ్రహింపట్నం మండలమును సందర్శించి, ఎఫ్ ఏ క్యూబ్ వచ్చిన వరి దాన్యాన్ని వెంటనే సంబదిత రైస్ మిల్ కు పంపుటకు ఆదేశాలు జారీ చేసినారు.రైస్ మిల్ ఓనర్ ను వెంటనే హమలీలను పెంచి, వచ్చిన లారీను త్వరగా పంపుటకు అదేశించినారు.ఈ కార్యక్రమంలో , తహసీల్దార్ బి ఎస్ ఎస్ వర ప్రసాద్ మరియు ఆర్ ఐ సంబంధిత జిపిఓలు , సిబ్బంది మరియు సెంటర్ ఇంచార్జ్, ఐకెపి, సెక్రెటరీస్. సర్పంచులు పాల్గొన్నారు.

